# జ్ఞాన సాహిత్యం, పద్య సాహిత్యం - పరిచయం

బైబిల్లో చరిత్ర గ్రంథాల తర్వాత జ్ఞాన సాహిత్యం పద్య సాహిత్యం కన్పిస్తాయి. (యోబు నుంచి పరమగీతము వరకు) విశ్వసృష్టి గురించి ఇశ్రాయేలీయులు కనానులో స్థిరపడడం గురించి వారు తమ శత్రువులను ఓడించడం గురించి బబులోను చెర నుంచి తిరిగి రావడం గురించి వున్న ఆసక్తికరమైన కథనాలతో పంచకాండాలు చరిత్ర గ్రంథాలు పాఠకుల్లో ఉత్సుకతను కల్గిస్తాయి. అయితే, జ్ఞానసాహిత్యం పద్య సాహిత్యం ఈ గ్రంథాలకు భిన్నంగా వుంటాయి. యోబు ప్రసంగి సామెతలు జ్ఞాన సాహిత్యం విభాగంలోనికి వస్తాయి. పరమగీతము ప్రాచీన ప్రణయ కావ్యం. కీర్తనలు గ్రంథంలో ఆరాధన కొరకైన ప్రార్థనలు ప్రణయ కావ్యం.

జ్ఞానసాహిత్యం : జీవితం గురించిన పరిశోధన దైనందిన విషయాల్లో జ్ఞాన యుక్తమైన సలహాలు జ్ఞానసాహిత్యంల ప్రధానాంశం. నిజమైన జ్ఞానం యెహోవా నుంచే లభిస్తుందని, ప్రతి ఒక్కరూ దేవుని ధర్మశాస్త్రానికి లోబడాలని (సామెత 2:6,7; 6:23) ఈ రచనల ముఖ్యోద్ధేశం. హెబ్రీ లేఖనాల్ల జ్ఞానం గురించి వున్న రెండు ముఖ్యమైన సత్యాలను ఈ వచనాలు క్రోఢీకరిస్తున్నాయి.

1. నిజమైన జ్ఞానం దేవుని నుంచి లభిస్తుంది (సామెత 2:6,7)

2. దేవుని ధర్మశాస్త్రం దైనందిన జీవితంలో అవసరమైన వివేకాన్ని నడిపింపును యిస్తుంది (సామెత 6:23). కీర్తన 1 రచయిత ఈ విధంగా తెలియజేస్తున్నాడు.

దుష్టుల ఆలోచన చొప్పున నడువక

పావుల మార్గమున నిలువక

అపహాసకులు కూర్చుండు చోటను కూర్చుండక

యెహోవా ధర్మశాస్త్రమునందు ఆనందించుచు

దివారాత్రము దానిని ధ్యానించువాడు ధన్యుడు (కీర్తన 1:1,2)

నిర్ధోషులు ఎందుకు శ్రమ ననుభవిస్తారనే అంశం మీద యోబు గ్రంథం దృష్టి సారిస్తుంది. యెబు నీతిపరుడు. తన కుటుంబ సభ్యులను గృహాన్ని తన సంపదను కోల్పోయి యోబు తన జీవితంతో పోరాడాడు. దుఃఖంలో నిరాశలో జవాబు కొరకు యోబు దేవునికి మొరపెట్టాడు. దేవుడు యోబుకు జవాబిచ్చాడు.

జీవిత పరమార్థం ప్రసంగి గ్రంథం ముఖ్యోద్దేశం. మనుషులు ఎందుకు కష్టపడి పని చేయాలని, అసలు సంతోషం అంటే ఏమిటని, అదెలా లభిస్తుందని ప్రసంగి గ్రంథకర్త ప్రశ్నిస్తాడు. ప్రసంగి గ్రంథంలోని చివరి వచనాలు జ్ఞాన సాహిత్యంలని సాధారణాంశంతో ముగుస్తాయి. ఈ అంశం : దేవుని యందు భయభక్తులు కలిగివుండి ఆయన కట్టడల నను సరించి నడుచుండవలెను. మానవకోటికి ఇదియే నిధి (ప్రసంగి 12:13).

మానవ జ్ఞానం గురించి సంతోషాన్ని క్షేమాన్ని అభివృద్ధిని యిచ్చే దేవుని ధర్మశాస్త్రంలోని జ్ఞానం గురించి సామెతలు గ్రంథం వివరిస్తుంది. సామెతలు గ్రంథంలో జ్ఞానయుక్తమైన సూక్తులు దైనందిన జీవితానికి సంబంధించిన వివిధ అంశాలైన యథార్థతమీద (11:1-3); కష్టపడి పని చేయడంమీద (12:24); దీనత్వం మీద (15:33; 16:18,19); దాతృత్వం మీద (3:27, 28) వివేకవంతమైన సలహాలు వున్నాయి. సామెతల్లో చాలా భాగం రాజైన సొలొమోను రచించిన సామెతలు (సామెత 1:1; 10:1) కాగా, మరికొన్ని సామెతలను యితరులు రచించారు (సామెత 30:1; 31:1). కొన్ని సామెతలు సొలొమోను కాలం నాటి సామెతలు కాగా మరికొన్ని సామెతలు సొలొమోను కాలానికి దాదాపు ఐదు శతాబ్దాల తర్వాతవి.

పద్య సాహిత్యం : పాత నిబంధనలోని చాలా గ్రంథాల్లో పద్యం కన్పించినప్పటికీ పద్య సాహిత్యంలోని రెండు గ్రంథాలు పూర్తిగా పద్య రూపంలో వున్నాయి.

పరమగీతము గ్రంథం హెబ్రీ పద్యానికి చక్కని వుదాహరణ. స్త్రీ పురుషుల మధ్య వుండే ప్రణయంలోని సంతోషం గురించి ఉదాత్తమైన వర్ణన ఈ గ్రంథంలో కన్పిస్తుంది. కొన్ని యూదు పారంపర్యాల ప్రకారం ఈ గ్రంథంలో కన్పించే ప్రణయం దేవునికి ఇశ్రాయేలుపై గల ప్రేమకు, క్రైస్తవ సంప్రదాయం ప్రకారం క్రీస్తుకు సంఘంపై వున్న ప్రేమకు తార్కాణం.

కీర్తనలు గ్రంథంలోని ప్రార్థనలు కీర్తనలు హెబ్రీయులకు వారి దేవునికి మధ్యవున్న సన్నిహిత సంబంధాన్ని వ్యక్తీకరిస్తున్నాయి. కీర్తనలు గ్రంథంలో భావావేశాల వెల్లువ కన్పిస్తుంది. సంతోషం కోసం ఆశానిరాశలు కీర్తనల్ల సర్వసాధారణంగా కన్పిస్తాయి. కొన్ని కీర్తనలను దావీదు రచించాడు. తర్వాతి కాలంల యితరులు రాసిన కీర్తనలు కూడా వున్నాయి. సమాజ పరంగా జరిగే ఆరాధరనల కొరకు రాసిన కీర్తనలు కొన్ని; మరికొన్ని ఏకాంత ధ్యానప్రార్థనలు. కొన్ని కీర్తనలు సృష్టికర్త అయిన దేవునికి స్తుతులు కాగా, మరికొన్ని దుఃఖాన్ని కోపాన్ని వెలిబుచ్చే అభ్యర్థనలు. కొన్ని కీర్తనలు పాపసంకీర్తనలు (పాపపుటొప్పుకోలు) కాగా, మరికొన్ని కీర్తనలు కృతజ్ఞతాస్తుతులు. కొన్ని కీర్తనలు రాజు పట్టాభిషేక సందర్భాన్ని కీర్తించేవి కాగా, మరి కొన్ని దేవుని ధర్మశాస్త్రాన్ని ఆయన జ్ఞానాన్ని శ్లాఘించే కీర్తనలు.